# సాగుకు స్వర్ణయుగం

## తెలంగాణ బడ్జెట్‌పై ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ డా.దోరెపల్లి శ్వేత ప్రశంసలు

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 06, కెరటం న్యూస్

ఒకప్పుడు సంక్షోభంలో కూరుకుని అల్లాడిన తెలంగాణ వ్యవసాయానికి తిరిగి జవజీవాలను అందించడంలో, నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడే రైతుల్లో తిరిగి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందని ఏఎంసీ చైర్‌పర్సన్ దోరెపల్లి డా.శ్వేత అన్నారు. 2023-24కుగాను రూ.2,90,396 కోట్లతో బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రతిపాదించిన బడ్జెట్‌పై ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధానంగా వ్యవసాయ శాఖకు రూ.26,831 కోట్లు కేటాయించడం గర్వకారణమన్నారు. ఇందులో రుణమాఫీ పథకానికి రూ.6385 కోట్లు, రైతుబంధుకు రూ.15,075 కోట్లు, రైతు బీమాకు రూ.1,589 కోట్లు, ఆయిల్‌పామ్ సాగుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించి సాగుకు పెద్దపీట వేశారని అన్నారు. ఫలితంగా వ్యవసాయ రంగానికి అనుసంధానంగా ఉన్న రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్లు కూడా అభివృద్ధి జరిగే వీలు కలిగిందని శ్వేత అభిప్రాయపడ్డారు.

**కేంద్ర బడ్జెట్‌లో కోతలు, తెలంగాణ బడ్జెట్‌లో భారీ కేటాయింపులు**

సరిగ్గా వారం రోజుల కిందట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.45.03లక్షల కోట్ల బడ్జెట్‌లో కీలక రంగాల్కెన వ్యవసాయం, ఉపాధిహామీ, ఎరువులు, గ్రామీణాభివృద్ధి, ధాన్యం సేకరణ, కనీస మద్దతు ధరలు, సీసీఐ,, తదితర వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా కోత విధిస్తే 2023-24కుగాను రూ.2,90,396 కోట్లతో సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేశారని ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ డా.దోరెపల్లి శ్వేత అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రైతు పక్షపాతిగా, అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా దేశంలోనే మరే రాష్ట్రం సాధించని విధంగా అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు. తాజాగా ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌లో కీలక రంగాలకు అత్యంత ప్రధాన్యత ఇచ్చారని అన్నారు. వ్యవసాయ రంగానికి రూ. 26,831 కోట్లు, నీటి పారుదల రంగం రూ. 26,885 కోట్లు, విద్యుత్ రంగానికి రూ. 12,727 కోట్లు, రుణమాఫీ పథకానికి రూ. 6,385 కోట్లు, రైతుబందు పథకానికి రూ. 15,075 కోట్లు, రైతుబీమా పథకానికి రూ. 1589 కోట్లు, ఆసరా పెన్షన్ల కోసం రూ. 12 వేల కోట్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కోసం రూ. 3,210 కోట్లు, దళితబంధు కోసం రూ. 17,700 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ. 6,229 కోట్లు, ఆయిల్ ఫామ్‌కు రూ. 1000 కోట్లు, అటవీ శాఖ కోసం రూ. 1,471 కోట్లు, హరితహారం పథకానికి రూ. 1471 కోట్లు, పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమానికి రూ. 4,834 కోట్లు కేటాయించి సంక్షేమంలో తమదే అగ్రస్థానమని నిరూపించారని అన్నారు.

**కీలక రంగాలకు అధిక ప్రాధాన్యతనిచ్చిన తెలంగాణ ప్రభుత్వం..**

తెలంగాణ ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అప్పటి ప్రభుత్వాలు రూ.7994 కోట్ల నిధులు ఖర్చు చేశాయని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2023 జనవరి నాటికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం రూ.1,91,612 కోట్లు వెచ్చించిందని చెప్పారు. అంటే 20 రెట్లు నిధులు అధికంగా ఖర్చుచేసిందన్నారు. దేశ వ్యవసాయ వృద్ధిరేటు 4 శాతం కాగా, తెలంగాణలో అది 7.4 శాతంగా ఉందని చెప్పారు. 2014-15లో రాష్ట్రంలో మొత్తం పంటసాగు విస్తీర్ణం 131.33 లక్షల ఎకరాలు ఉండగా, ప్రభుత్వం తీసుకున్న వ్యవసాయ అభివృద్ధి చర్యల వల్ల సాగు విస్తీర్ణం 2020-21 నాటికి 215.37 లక్షల ఎకరాలకు చేరిందన్నారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి 3 రెట్లు పెరిగిందని చెప్పారు. 2014-15లో 68.17 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2021-22లో 2కోట్ల 2 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుందన్నారు.

రైతులకు అండగా

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ డా.దోరెపల్లి శ్వేత



ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

అన్నదాతలకు అండగా తెలంగాణ ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ దేశంలోనే మొదటి వరుసలో ఉందని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ డా.దోరెపల్లి శ్వేత అన్నారు. మంగళవారం ఉదయం ఏఎంసీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశంతో కలిసి మార్కెట్ యార్డులో వివిధ రకాల పంట రాశులను పరిశీలించి రైతులతో మమేకమైన చైర్‌పర్సన్ ఈ సందర్భంగా రైతులకు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమాన్ని గురించి వివరించారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు కొత్తగా వచ్చిన కందుల క్రయవిక్రయాలను పరిశీలించారు. కొత్త కందుల ధర మద్దతు ధర ప్రకారం రూ.6,600లకు మించి ఖమ్మం మార్కెట్‌లో రూ.7,002లు ధర పలకడంతో రైతలతో కలిసి ఆమె ఆనందాన్ని పంచుకున్నారు. అమ్మపాలెం గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్వర్లు 6బస్తాలు, ఇదే గ్రామానికి చెందిన మరో రైతు ఉపేంద్రాచారి 1బస్తా, దారేడు గ్రామానికి చెందిన లచ్చు అనే రైతు 3బస్తాల పంట తీసుకురావడంతో వారికి లభించిన ధరకు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో రైతులు ఆనందంగా ఉండాలన్నదే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 కార్యదర్శి బజారు, పత్తి, అపరాల మార్కెట్ల సిబ్బంది పాల్గొన్నారు.

డా.వైఆర్‌కే పేరుతో

**డా.వైఆర్‌కే వైద్యశిబిరం గ్రాండ్ సక్సెస్**

# వైద్యసేవలు వెలకట్టలేనివి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్




నాడు రాజ్యసభ సభ్యునిగా, ప్రజా వైద్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎనలేని సేవలు అందించిన డా.యలమంచిలి రాధా కృష్ణమూర్తి జిల్లా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారనీ, ఆలాంటి మహానుభావుని పేరుతో ప్రతీ నెలా రెండో శనివారం నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందించ దగిన విషయమని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ డా.దోరెపల్లి శ్వేత అన్నారు. ఖమ్మం నగరంలోని గుమస్తాల సంఘ భవన్‌లో నిర్వహించిన డా.వైఆర్‌కే నెలనెలా వైద్యశిభిరం కార్యక్రమానికి డా.దోరెపల్లి శ్వేత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డా.వైఆర్‌కే తనయుడు, శస్త్ర చికిత్స నిపుణులు డా.యలమంచిలి రవీంద్రనాథ్‌తో కలిసి మెడికల్ క్యాంపును ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలకు పైగా ప్రతీ నెలా పేద మధ్య తరగతి ప్రజలకు కేవలం రూ.100లకే పరీక్షలు, నెలకు పరిపడా మందులు పంపిణీ చేస్తూ వైద్యసేవలు నిరాటంకంగా కొనసాగించడం గొప్పవిషయ మన్నారు. డా.వైఆర్‌కే ఆశయాలకోసం ఈ తరహా సేవలు చాలా అవసరమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైద్య రంగానికి ఆయన చేసిన సేవలు ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలో కలకాలం నిలిచి పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డా.యలమంచిలి రవీంద్రనాథ్, కార్డియాలజిస్ట్ డా.పొన్నం సుబ్బారావు, డా.కొల్లి అనుదీప్, డా.ఎం. నాగేశ్వరరావు, డా.పి సుబ్బారావు, డా.భాస్కర్, డా.వెంకటేశ్వర్లు, తదితరులు వైద్య శిబిరంలో తమ సేవలను వినియోగించారు. ఈ సందర్భంగా క్యాంపుకు విచ్చేసిన రోగులకు మందులు పంపిణీ చేశారు. శిబిరం నిర్వాహకులు యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





ప్రతి గడపా తడతాం

# ప్రతి సమస్య తెలుసుకుంటాం

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

హాత్ సే హాత్ యాత్రలో భాగంగా ప్రతి ఇంటిని ప్రతి గడపను తడతామని ప్రతి సమస్యను తెలుసుకుంటామని జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, టీ పీ సీసీ, సీ ఎల్పీ సూచన మేరకు సోమవారం ఖమ్మం నియోజకవర్గం లో 9 వ డివిజన్ లో హాత్ సే హాత్ యాత్ర ను ప్రారబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి కాంగ్రెస్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ లు 2వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు,8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,5వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబాయిన భారతీ చంద్రం, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణ, మలోత్ రాందాస్ నాయక్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య, ఖమ్మం మైనారిటీ అద్యక్షులు అబ్బాస్ బెగ్, బీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ, దేవత్ దివ్య శంకర్ నాయక్, భీమా రెడ్డి రమేష్, షేక్ రజ్జి, బండి నాగేశ్వరరావు, వెనిగండ్ల సత్యనారాయణ, దొడ్డ ప్రవీణ్,వెచ్చ చలపతి రావు, గడ్డం వెంకటయ్య, పర్వత శ్రీను, నుకారపు వెంకటేశ్వర్లు,మామిడ్నాలు పుల్లయ్య, వీరయ్య గౌడ్, దారమల్ల భాస్కర్, దాసరి పూర్ణచంద్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి,జీరిపోతుల అంజిని, బచ్చలి కూర నాగరాజు కుమార్, బోయిన వేణు, గడ్డికొప్పుల ఆనంద రావు, సామినేని ముత్తయ్య, గజ్జెలి వెంకన్న, గదారి బాబు, గంగరాజు, ముజహిద్, కిలారు వెంకటరమణ, షేక్ ఇబ్రహీం,కీలారు అనిల్,గోపి, ఖాదర్, రియాజ్, నిఖిల్, షేక్ జహీర్, పెరం యశ్వంత్ వర్ధన్, నాని,రఘునాథ పాలెం మండల నాయకులు భూక్యా బాలాజీ, సర్పంచ్ బాతుల రమణ సుధాకర్ యాదవ్,కొంటేముక్కుల నాగేశ్వరరావు, జోనాబాయిన పాపయ్య, ఆలస్యం సూరయ్య, లక్పతి, భూక్యా వెంకన్న, మాధం శెట్టి హనుమంతరావు, తావుర్య నాయక్, బానోత్ మోహన్, గుగులోత్ అనిల్,అనిల్, షారుక్, మాలోత్ శంకర్ నాయక్, తేజావాత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.